


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 10 జనవరి 2026 10 పేజీలు


### ఉచిత వైద్య సేవలను

# సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

## - బస్తీ దవాఖానకు ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజల ఆరోగ్యాల పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వసతి సదుపాయాలు, నిష్ణాతులైన వైద్యులను అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పరంగా సర్కారీ దవాఖానాల ద్వారా ఉచితంగా అంది స్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోధన్ పట్టణంలోని 32వ వార్డు పరిధిలో పాత చావిడి భవనంను అన్ని విధాలుగా ఆధునీకరించి నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవా ఖానాను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభో త్సవం చేశారు. బస్తీ దవాఖాలోని వివిధ విభాగా లను పరిశీలించి, అందుబాటులోకి వచ్చిన వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో బస్తీ దవాఖానాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు నిర్వహిస్తూ, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని అన్నారు. ప్రజలు, ముఖ్యంగా మహిళలు (మిగతా 2లో)



### నిజామాబాద్ అనే పేరు

# మార్చి తీరుతాం

## - బల్దియాలో తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపడం ఖాయం...

## - నిజాం అనే పేరు అంటేనే ధరిద్రం తీరుతాం...

## - నిజామాబాద్ బల్దియాపై బిజేపి జండా ఎగురవేస్తాం...

## - నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్విందే...

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ అనే పేరును మార్చి తీరుతాం అని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్విందే అన్నారు.శుక్రవారం బీజేపీ పార్టి జిల్లా కార్యాలయంలో ఎంపి ధర్మపురి అర్విందే మీడియాతో మాట్లాడుతూ... హింధూస్తాన్ అనే పేరు ఉండే భవిష్యత్తులో ఉంటాది.. నిజాంకు ముందు ఇందూర్ గత బల్దియా పేరు ఉండే త్వరలోనే అపేరును పెట్టుతీరుతాం అన్నారు. అప్పుడే ప్రయత్నం జరిగిన జస్ట్ లో మిస్ (మిగతా 2లో)



### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనుల తీరును శుక్రవారం దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి తదితర అంశాలను క్షణ్ణంగా పరిశీలించారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులు, సంబంధిత అధికా రులకు సూచించారు. అలాగే లబ్ధిదారులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఎమ్మార్వో సుధాకర్, , ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ నర్సయ్య, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.



### భావి భారత సైంటిస్టులను తయారుచేసిన

# ఘనత ఉపాధ్యాయులదే

## - కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత మూడు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నేడు మూడవ రోజుతో ముగిసింది రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 870 ప్రదర్శనలు 1700 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని 7 విభాగాలలో అద్భుతమైన ప్రదర్శనను చూపి జూనియర్, సీనియర్, నేషనల్ మరియు సౌత్ ఇండియా స్థాయిలకు ప్రతి విభాగం నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి నేడు కూడా ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను అభినందించడమే కాకుండా ఒక్కొక్కరికి ప్రాజెక్టు వారీగా వివరాలను అడిగి తెలుసుకుని అవి సమాజానికి ఏ విధంగా ఉపయోగ పడతాయో ఏ ఉద్దేశంతో తయారు చేశారు తెలుసుకొని వ్యక్తిగతంగా అభినందించడం జరిగింది. అంతేకాక



విద్యార్థులకు సమాజానికి అవసరమైన ఆవిష్కరణ చేయాలని సూచించి ఉత్తేజ పరచడం జరిగింది చివరగా ముగింపు సమావేశం శాసనసభ్యులు కాటిపల్లి (మిగతా 2లో)



### క్రీడా రంగంలో నిజామాబాద్

# ఖ్యాతిని ఇనుమడింపజేయాలి



## - కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు

## - అర్బన్ ఎమ్మెల్యేతో కలిసి సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

# నిజామాబాద్ అనే పేరు మార్చి తీరుతాం...

(మొదటి పేజీ తరువాయి)

అయిందన్నారు. ఈ సారి బల్దియాపై బిజెపి జండాను ఎగురవేయడంఖాయమని తొలి బల్దియా సమావేశంలోనే నిజామాబాద్ పేరును ఇందూర్ గా మార్చివేసేందుకు తీర్మానం జరిపి ప్రభుత్వానికి పంపడం ఖాయం అన్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికలలో గతం కంటే 15 శాతం అధిక శాతం సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ పేరు అంటేనే దరిద్రం అని అన్నారు. నిజామాబాద్ పేరు వలననే జిల్లా అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. నిజాం అనే పేరు వలననే నిజాం సాగర్ కు నీళ్లు లేక వెల వెల పోతుంది. నిజాం షుగర్ మూతపడింది. నిజామాబాద్ నగరం దేవలప్ కాలేదు అని అన్నారు. బల్దియా ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలకు ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన దేవలప్ మెంట్ ను చూసి ఓటు వేయాలని అన్నారు. డియస్ హయంలో ఒకే ఒక్క పై ఓవర్ కట్టారని నేను ఎంపిగా గెలిచిన తరువాతనే జిల్లాలో పై ఓవర్ లు కడుతున్నామని తెలిపారు. బోధన్ లోప్లై ఓవర్ శంకుస్థాపన చేసి ఎండ్లు గడుస్తున్న పనులు జరుగుతా లేవు అని అక్కడ ఎమ్మెల్యే సుధర్శన్ రెడ్డి నిద్రలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆ రాముడే కాపాడాలి..... దేశంలో ఉపాధి హామీ చట్టంలో సమూల మార్పులు చేసి జీ రాంజీ అని పేరు పెడితే ప్రతిపక్షలకు వచ్చిన నష్టం ఏమిటని ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ దేవుని పేరును రాజకీయంగా వాడుకుంటుందని అపార్టీని రాముడే కాపాడలని ఎంపి ధర్మపురి అరవింద్ అన్నారు. జీ రాంజీ చట్టంను నరేగా, ఉపాది హామీ చట్టలలో ఉన్న లోపాలను సరిదిద్దుతు ఉపాధి కల్పనకు శ్రీకారం చుట్టారని దానిని సీయం రేవంత్ రెడ్డి స్వాగతించాల్సింది పోయి కేంద్రంతో యుద్దం చేస్తాననడం హాస్యస్పధం అన్నారు. జీ రాం జీ ద్వార 120 రోజులు సాధరణ ప్రజలకు, 150 రోజుల పని ఆదివాసీలకు, గిరిజనులకు కల్పిస్తున్నట్టు తెలిపారు. గ్రామ పంచాయతీకి అవసరమైన అన్ని పనులను తీర్మాణం ద్వార చేసుకుని పని కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉపాధి హామీ పనులు కల్పించని యేడల జాబు కార్డు ఉన్నవారికి భృతి కల్పించడం ప్రభుత్వంగ్యారంటీ అన్నారు. కేంద్రం 60 శాతం నిధులు, రాష్ట్రం 40 శాతం నిధుల ద్వార ఈ పనులు జరుగుతాయని పారదర్శకంగా చెల్లింపుల కోసం పనులకు జీయో ట్యాగింగ్ తో పాటు ఆదార్ కార్డు అనుసంధానం చేస్తు పని చేసిన వారి ఖాతాలోనే ప్రతి వారం నేరుగా డబ్బులు జమ అవుతాయని అన్నారు. జీరాంజీ పథకం ద్వార పేధలకు ఉపాధితో పాటు పైసలు వారి ఖాతాలో పడటం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదని ఎంపి అరవింద్ అన్నారు. కవిత పెట్టె పార్టీకి సీయం రేవంత్ రెడ్డి కల్వకుంట్ల కవిత తెలంగాణ లో రాజకీయ పార్టీ పెట్టడం వెనుక సీయం రేవంత్ రెడ్డి ఉన్నాడని ఫండింగ్ అయనే చేస్తున్నాడని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. కవిత అయితే పార్టీ పెట్టడానికి పైసలు పెడుతారని అనుకుంటలేనని అన్నారు. రేవంత్ రెడ్డి కేంద్రంతో యుద్దం చేస్తానంటే అయన నాశనం కొని తెచ్చుకున్నట్టే అన్నారు. కేసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ నిధులు బొంచేసి పైసలు లేవని మొత్తుకుంటే ఎక్కడి నుంచి వస్తాయని అన్నారు. కేంద్రం నిధులు ఇస్తలేదు అనే సాకులు చెప్పేముందుకు ఖర్చులకు సంబంధించిన లెక్కలు చెప్పకుండా పైసలు ఇస్తాలేదని అబాండాలు వేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి అడిగాడని గవర్నర్, సిబిఐ లు విచారణ అనుమతులు ఇచ్చిన అవినీతి,అక్రమాలకు పాల్పడిన కేసిఆర్,కేటిఆర్ లపై రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎంపి అరవిండ్ ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారీ, రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, నాయకులు పోతన్ కర్ లక్ష్మనారాయణ, నాగోళ్ల లక్ష్మ నారాయణ,న్యాలం రాజు,పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత సైంటిస్టులను తయారుచేసిన ఘనత ఉపాధ్యాయులదే

(మొదటి పేజీ తరువాయి)

వెంకటరమణారెడ్డి అధ్యక్షతన చిన్నమైల్ అంజా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రారంభించుకోవడం జరిగింది. సైన్స్ ఫెయిర్ సందర్భంగా ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన సభాధ్యక్షులు రమణా రెడ్డి ఉపాధ్యాయులు పాత్ర గురించి సమాజంలో ఉన్నతమైనదిగా ప్రతి విద్యార్థిని ఎన్నడూ మర్చిపోని విధంగా ఉంటుందని కొనియాడినారు. అదేవిధంగా విద్యార్థులను విద్య అర్జించడం లోనే కాక సర్వతో ముఖాభివృద్ధి సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉపాధ్యాయులు ఆ విధంగా కృషి చేయాలని సూచించినారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధ రామ్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల గురించి సవివరంగా తెలియజేసి సహకరించిన 33 జిల్లాల అధికారులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్ నికోలాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేకమైన పథకాలను రూపొందించడంతోపాటు విద్యాభివృద్ధి కొరకు మరియు విద్యార్థుల సంక్షేమానికి కొత్త కొత్త కార్యక్రమాలు ఎన్నో చేబడుతున్నామని అవి విద్యార్థుల విద్యాభివృద్ధికే కాక సహ పాఠ్యాంశాలలో అభివృద్ధికి కూడా దోహదపడుతున్నాయని వివరించారు. ముఖ్య అతిథి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు దేశభక్తి కూడా అవసరమని మారుతున్న సమాజపు అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలను రూపొందించాలని ఆ విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. తదుపరి వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రధాన కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి తో పాటు సీనియర్ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, కొంగల వెంకటి సకినాల అనిల్ కుమార్ అంబీర్ మనోహర్ రావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, నరసింహ, పృథ్వీరాజ్,తాడ్వాయి శ్రీనివాస్, మధుకర్, సురేష్ రవీందర్రావు, శ్రీనివాసరావు,చక్రపాణి నాగేందర్, రాజేష్,విద్యా నికేతన్ చైర్మన్ కవి,,ప్రిన్సిపాల్ జునైద్,,విద్యా నికేతన్ సిబ్బంది విద్యార్థులు తెలంగాణలో లో ఆయా జిల్లాల పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో నిజామాబాద్ ఖ్యాతిని ఇనుమడింపజేయాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** క్రీడా రంగంలో నిజామాబాద్ జిల్లా ఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేయాలని జిల్లా పాలనా ధికారి ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీ.ఎం కప్-2026 సెకండ్ ఎడిషన్ క్రీడా పోటీలను పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణతో కలిసి జెండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. పాలిటెక్నిక్ మైదానం నుండి ప్రారంభమైన టార్చ్ రిలే ర్యాలీ, ప్రధాన మార్గాల మీదుగా పాత కలెక్టరేట్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా నుండి నిఖత్ జరీన్, యెండల సౌందర్య, గుగులోత్ సౌమ్య, హుస్సాముద్దీన్ వంటి అనేక మంది అంతరా ్జతీయ స్థాయి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తుండడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థిని, విద్యార్థులు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడల్లో ధనిక, పేద అనే తారతమ్యం ఉండదని, ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రతిభనే కొలమానం అని క్రీడాకారులకు మార్గనిర్దేశం చేశారు. అతి సామాన్య కుటుంబం నుండి వచ్చిన క్రికెటర్ మహ్మద్ సిరాజ్ జీవితమే ఇందుకు చక్కటి నిదర్శనమని కలెక్టర్ ఉదహరించారు. క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిస్తే బంగారు భవిష్యత్తు సొంతం అవుతుందన్నారు. సీ.ఎం కప్ క్రీడా పోటీలలో అన్ని అంశాలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చి, నిజామాబాద్ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. తాను కూడా స్విమ్మింగ్ క్రీడాకారిణి అని, ఫ్రీ స్టైల్, రిలే, బట్టర్ ఫ్లై తదితర విభాగాలలో అనేక పోటీలలో పాల్గొన్నానని కలెక్టర్ క్రీడల పట్ల తనకు గల ఆసక్తి గురించి తెలియజేశారు. చక్కటి దేహదారుఢ్యానికి, ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని గుర్తు చేశారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే మెదడు చురుకుగా మారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపగలుగుతారని, అన్ని రంగాలలో చక్కగా పని చేయవచ్చని సూచించారు. క్రీడల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, దురలవాట్ల బారిన పడకుండా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఇందుకు క్రీడలను వేదికగా మల్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్ లు, క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తమ ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ఉచిత ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి డబ్బులు ఖర్చు చేసుకోకూడదని హితవు పలికారు.

**- సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఎంపిక చేసిన స్థల పరిశీలన**

కాగా, అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ ప్రాంతంలో ఎంపిక చేసిన స్థలాన్ని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల నిర్మాణానికి ఈ స్థలం అనువుగా ఉందని, త్వరలోనే పనులు ప్రారంభించి గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ తహసిల్దార్ విట్టల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రబీ పంటల సాగు కోసం పోచారం నీటి విడుదల.



**సూర్య నాగిరెడ్డిపేట్** రబీ పంటల సాగు కోసం మండలంలోని పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా అధికారులు శుక్రవారం నీటిని విడుదల చేశారు. పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ యశస్వి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నీటిని విడుదల చేశారు. ప్రస్తుత రబీ సీజన్ లో పోచారం ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని బి జోన్ కు నీటిని విడుదల చేస్తున్నట్లు ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ ఇంచార్జ్ ఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రస్తుతం పోచారం ప్రాజెక్టులో బి జోన్ పరిధిలో పంటల సాగు కోసం సరిపోను నీళ్లు ఉన్నట్లు తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువలో రైతులు విద్యుత్ మోటార్లను పెట్టి నీటి చౌర్యానికి పాల్పడితే మోటార్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ సర్పంచ్ సంజీవరావు, ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్, ఏఈ అక్షయ్, వర్క్ ఇన్స్ పెక్టర్ యాదగిరి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**సూర్య బాల్కొండ** మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సహకారంతో బాల్కొండ మండల కేంద్రానికి చెందిన తోట లక్ష్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 36000/- రూపాయలు హాస్పిటల్ బిల్లు బాల్కొండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా చెక్కు ఇప్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో బాల్కొండ టౌన్ ప్రెసిడెంట్ సాగర్ యాదవ్, వేంపల్లి చిన్న బాల రాజేశ్వర్, ప్రసాద్ గౌడ్, ఎర్రం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.



**సూర్యబీర్కూర్** ఇటీవల నూతనంగా బీర్కూర్ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సవాయిసింగ్ ను కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామం అభివృద్ధి పై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుజ్జముల భాస్కర్, అయినాల సాయిలు, అట్టరి కృష్ణ, రవి, గోపాల్, కృష్ణమూర్తి సంజీవ్ ఉన్నారు.

## ఎంపీ అరవింద్ కు ఆహ్వానం



**సూర్య బాల్కొండ / మెండోరా** మెండోరా మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 22,23,24 జరగబోయే 12వ వార్షికోత్సవ ఉత్సవాలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ అరవింద్ ను నిజామాబాద్ లో గల ఆయన సొంత నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు కలిసి అందించారు. మరియు ఆలయానికి కుడివైపునా ప్రహరీ గోడ నిర్మాణం కొరకు సభ్యులు కోరగా ఎంపీ అరవింద్ సానుకూలంగా స్పందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆర్టీసీ ఒకటవ డిపో డిఎం బిఎస్.ఆనంద్ ను సస్పెండ్ చేయాలి

## - బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుల- దండి వెంకట్ డిమాండ్

**సూర్య ఇందూరు**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆర్టీసీ డిపో 1లో డిసెంబర్ 31న అర్ధరాత్రి ఆర్టీసీ కార్మికుల నుండి బలవంతంగా వసూలు చేసిన మాముల్లతో మెకలను బలిచ్చి జల్సాలు చేసిన నిజామాబాద్ ఆర్టీసీ ఒకటవ డిపో మేనేజర్ బిఎస్ ఆనంద్ ను, మెకానికల్ ఫోరమెన్ వసందర లను వెంటనే సస్పెండ్ చేసి వారి సర్వీస్ లలో చేసిన అక్రమా లపై విచారణ జరపాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ దీూఖ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...



**డిసెంబర్ 31వ తేదీన దావత్ పేరుతో**

గ్యారేజీలో మేకను వధించి చట్టాన్ని ఉల్లంఘించి జీవ వధను చేయడం జరిగిందిన,ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఒకటవ డిపో మేనేజర్ బిఎస్ ఆనంద్,మెకానికల్ ఫోరమెన్ వసందర లను వెంటనే సస్పెండ్ చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.ఆర్టీసీ లో అపాయింట్మెంట్ పొందిన నుండి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా వివిధ పదవులతో డిపో మేనేజర్ స్థాయి వరకు ఎదిగిన ఆనంద్ ప్రమోషన్ కోసం అనేక మంది కార్మికులను ఆర్థికంగా, మానసికంగా వేధించి నట్లు అనేక మంది కార్మికుల నుండి ఆరోపణలు ఉన్నాయన్నారు. ఆనంద్,వసుంధరల అక్రమా లను ప్రశ్నించిన కారణంగా అనేక మంది కార్మికులు సస్పెండ్ కు కారనయ్యారని దండి వెంకట్ తెలిపారు.ఆనంద్ అక్రమాల వల్ల ఆర్టీసీ కార్మికుల కుటుంబ సభ్యులకు తీరని అన్యాయం జరిగిందని దండి వెంకట్ చెప్పారు.ఈ సంవత్సరం జూలై నెలలో రిటర్మెంట్ ఉన్నందున వసుంధరతో కలిసి ఆర్టీసీ లోని ముఖ్యులకు దావత్ ఏర్పాటు చేయడంలో భాగంగా డిపో గ్యారేజీలో మేకను వధించడం జరిగిందని తెలిపారు.అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా ఈ తంతు నిర్వహించడంపై ఏమైనా క్షుద్రపూజలు చేసి ఉంటారని కార్మికులు అనుమానిస్తున్నారని చెప్పారు.ఏదీ ఏమైనా ఆర్టీసీలో డిపో పరిధిలో జీవహింస చేయడం నేరం కావున సదరు డిపో మేనేజర్ ఆదేశాలతోనే ఈ తంతు జరిగింది ప్రత్యక్ష సాక్షలు సంఘటనకు సంబంధించిన వీడియోలు ఉన్నప్పటికీ పై అధికారులు సదరు డిపో మేనేజర్ కి వంత పాడడం ఏమిటని దండి వెంకట్ ప్రశ్నించారు. ఆర్టీసీ డిపో కు వచ్చే పై అధికారుల అడుగులకు మడుగులొత్తడం వల్ల నిజామాబాద్ దాటకుండా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ సుమారు 50 మందికి పైగా కార్మికులను సస్పెండ్ చేసి రిమూవల్ చేయడం జరిగింది.ఆర్టీసీ డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ దీూఖ జిల్లా ఉపాధ్యక్షులు యాటల అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, ఆర్టీసీ రిటైర్ సీనియర్ ఉద్యోగులు బి.శంకర్, ఆర్.నర్సిహులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నిరసన.. కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం..

**సూర్య బాన్సువాడ రూరల్**

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి సయ్యద్ కాలేక్ ఆదేశాల మేరకు, కామా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూద న్ రెడ్డి సూచనలతో బాన్సువాడ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహిం చారు.బాన్సువాడ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ నాయకత్వంలో జరిగిన ఈ నిరసనలో, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై అవమానకరంగా, అహంకారపూరితంగా వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యానికి మార్గదర్శకులైన రాహుల్ గాంధీపై, అలాగే ప్రజల ఆశీర్వాదంతో ముఖ్య మంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ నాయ కులకు తగదని యూత్ కాంగ్రెస్ నేతలు అన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమ స్యలను పక్కన పెట్టి వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయడం కేటీఆర్‌కు అలవా టుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేస్తుంటే, బీఆర్ఎస్ నాయకులు అహంకా రపూరిత వ్యాఖ్యలు,నిరాధార ఆరోప ణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నా రని ఆరోపించారు.కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో గౌరవం, బాధ్యతతో మాట్లాడాల్సిన అవసరం ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందని, లేని పక్షంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజ కవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ తిరుమల రెడ్డి, అబ్దుల్ మొయిన్, సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ ఇలియాస్, యువ నాయకులు సయ్యద్ గౌస్, అతిక్, రఫత్, భూపతి, ఎజాజ్, ఫేజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత


**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన నాగర్తి అవినాష్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సహకారంతో మంజూరైన తొమ్మిది వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శుక్రవారం స్థానిక బిజెపి నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి, జిల్లా కోశాధి కారి రెడ్డిగారి రమేష్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ సభ్యుడు కడారి బలరాం, మండల ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ రంజిత్ కుమార్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు సందుగారి జైపాల్ రెడ్డి, మండల కార్యదర్శి బల్ల బాల్ లింగం, మండల బీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి కుడిక్యాల ఏక్నాథ్, సీనియర్ నాయకులు పనాస నర్సింలు,తక్కల రాజేందర్ రెడ్డి, నాగర్తి నర్సారెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే, ఎంపీ ని కలిసిన పాలకవర్గ సభ్యులు

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మరియు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను నీలా గ్రామపంచాయతీ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం నిజామాబాదులోని ఎమ్మెల్యే మరియు ఎంపీ నివాస గృహాలలో కలిసి, గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం సహకారం అందించాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి కావాల్సనటువంటి నిధులను మంజూరు చేయాలని కోరారు. కలిసిన వారిలో నీలా సర్పంచ్ క్యాతం యోగేష్, వార్డ్ సభ్యులు మదారి, అశోక్, అహ్మద్ హుస్సేన్, ఇర్ఫాన్ అహ్మద్, సహేబాజ్, గంగాధర్, నవీన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జంగంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, గ్రామ మాజీ ఎంపీటీసీ పుల్లూరి బాల్ నరసభ రామస్వామి చెప్పారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్, ఉపసర్పంచ్ సూర్య ప్రకాష్ గౌడ్, వార్డు సభ్యులు నీరడి బాబు,భాను ప్రకాష్, ఎండోమెంట్ డైరెక్టర్ కార్తీక్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ ప్రతి ఒక్కరి సహకారం ఉంటే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమతా సత్యం, మాజీ సర్పంచ్ నరసింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొలిమి నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆనంద్, ఆమెన్, నీరడీ బాలయ్య తదితరులు ఉన్నారు

# నారాయణ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ స్కూల్ లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను గొప్ప ఉత్సాహంతో జరుపుకు న్నారు.ఈ కార్యక్రమంలో రంగోలి పోటీ,సాంస్కృతిక ప్రదర్శనలు మరియు సంప్రదాయ సంక్రాంతి ఆటలు మరియు కార్యకలాపాలు జరి పారు.విద్యార్థులు మరియు తల్లిదండ్రులు చురుకుగా పాల్గొని, వారి పండుగ స్ఫూర్తిని చాటారు. పాఠశాల ఆవరణలో అందమైన రంగోలి డిజైన్లు,రంగురంగుల పతంగులతో అలంకరించి,పండుగ వాతావరణాన్ని మరింత పెంచారు. ముఖ్య అతిథి ఏజీఎం సూర్యవంశి శివాజీ మరీయు అతిథులు ఎక్సైజ్ సిఐ ఇన్స్పెక్టర్ స్వప్నా, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ గ్రామ సభలు

**సూర్య రెంజల్**



గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేపట్టిన వాటి యొక్క సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహిం చారు. శుక్రవారం రెంజల్ మండ ల కేంద్రంలో సర్పంచ్ తిరుపతి లలిత హన్మశీడ్లు, సాటాపూర్ లో లచ్చువార్ సువాసిని నితిన్, నీలా లో క్యాతం యోగేష్, తాడిబిలోలి లో డాక్టర్ తెలంగాణ శంకర్, బాగేపల్లి లో ఆవుల సవిత, కిసాన్ తండా లో జాదవ్ విజయ్ నా అధ్యక్షతన ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహించారు. ఉపాధి హామీలో జరిగినటువంటి పనుల యొక్క వివరాలను మరియు ఉపాధి కూలీలు పొందినటువంటి వేతనాలు మరియు చేయవలసినటువంటి పనుల యొక్క వివరాలను గ్రామసభలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు శీలం మానస రాకేష్ రెడ్డి, కుదుస్, సుభద్ర, లత బాయి, వార్డు సభ్యుల, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రావు, మహబూబ్ ఆలీ, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్, సాయిలు, సాయిబాబా ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో శుక్రవారం భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరణ తదితర అంశాలపై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మండల వ్యవసాయ అధికారి, నాగరాజు అవగాహన కల్పించారు. మట్టి నమూనా సేకరి ంచడం మరియు పరీక్షంచే విధానంపై తొమ్మిది,పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**సూర్య బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మేరా యువ భారత్ సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్ర వారం ఘనంగా నిర్వహించా రు. స్వామి వివేకానంద 164వ జయంతి సంద ర్భంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ ఎవరి పేరు వినగానే యువతలో అపారమైన ఉత్సాహం కలిగించే మహానుభావుడు స్వామి వివేకానంద. దేశ ప్రతిష్ఠ ను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన చైతన్యమూర్తి ఆయనే అని పేర్కొన్నారు.స్వామి



వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.స్వామి వివేకానంద తన ఆలోచనలు,కవిత్వం,బోధనలతో కోట్లాది యువతకు స్ఫూర్తినిచ్చిన విశ్వగురువు అని వక్తలు తెలిపారు.ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1984 నుంచి ఆయన జయం తిని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటిం చిందని గుర్తు చేశారు. యువత స్వామి వివేకా నంద ఆదర్శాలను అనుసరించి తమ జీవితాలను ఉన్నత లక్ష్యలతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపుని చ్చారు.పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో గెలుపొం దిన విద్యార్థినులకు బహుమతులుఅందజేశారు.కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయురాలువిజయభారతి,అనసూయ, కవిత, సుజాత, విజయలక్ష్మ, శిరీష, భారతి, సునీత, జ్యోతి, మాధవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి బస్టాండ్ ఆవరణలో రోడ్డు భద్రతపై కళాజాత కార్యక్రమం..!

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా కలెక్టర్ డి పి ఆర్ ఓ గారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక కళాకారులు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సంస్కృతిక కళాకారుల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో పాటల రూపంలో ఆకుల మహేందర్ బృందం వినిపించారు బైక్ నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, అతివేగం ప్రాణాపాయమని, మైనర్లకు బండ్లు ఇవ్వద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరుతూ ప్రజలకు అ వగాహన కల్పిస్తూ పాటల ద్వారా వినిపించారు ఈ కార్యక్రమంలో ఎస్సై టు సుబ్రహ్మణ్య చారి ,పోలీసులు కళాకారులు ఆకుల మహేందర్ రమేష్ రావు నాగరాజు లక్ష్మనారాయణరాము పోశెటి తిరుపతి కాశీరాం నరేష్ సవిత శిల్ప దివ్య లత పాల్గొన్నారు.

## రామన్నపేట పాఠశాలలో ముగ్గుల పోటీలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీల ను నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బేల్దారి నవీన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ఉండటం వల్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని పతంగులు ఎగరవేసే పిల్లలు మాంజా దారాన్ని వాడకూడదని చెప్పారు అలాగే చెరువులు బావులు, కుంటల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించడం జరిగింది జరిగిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అలాగే వార్డు మెంబర్ శివరాజ్ పాల్గొన్నారు.

## బొంపల్లి లో రస బస గా గ్రామ సభ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సభ రస బస గా జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు వివిధ రకాల సమస్యలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గ్రామంలో ప్రధానంగా ఇంటి నిర్మాణ అనుమతులు, పెన్షన్, వీధి దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటు పలువురు అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మౌనిక, ఉప సర్పంచ్ పంబాల రాజు , పంచాయతీ కార్యదర్శి సంపత్, పలువురు వార్డు సభ్యులు అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో సీపీ టీం ఘన విజయం

**సూర్య ఇందూర్**



నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం పోలీస్ టీం ప్రెస్ క్లబ్ టీం ల మధ్య పెండ్లి క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. మొదట టాస్ గెలిచి పోలీస్ టీం బ్యాటింగ్ ను ఎంచుకున్నారు. నిర్ణీత 12 ఓవర్ ల లో పోలీస్ టీం మూడు వికెట్లు కోల్పోయి 133 పరుగులు చేశారు. పోలీస్ టీం లో బ్యాటింగ్ చేసిన ఎస్ఐ కిరణ్ పాల్ 96 పరుగు లు చేసి నాట్ అవుట్ గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ కు వచ్చిన నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి 25 పరుగులు చేశారు. బౌలింగ్లో ఒక వికెట్ తీశారు. సెకండ్ బ్యాటింగ్కు దిగిన ప్రెస్ క్లబ్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 90 పరుగులు చేసింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య 3 ఓవర్లు వేసి ప్రతి ఓవర్ లో ఒక వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశారు. అదనపు డీసీపీ బస్వా రెడ్డి ఒక ఓవర్ వేసి ఒక వికెట్ తీశారు. ప్రెస్ క్లబ్ జట్టులో శివ ఠాగూర్ అద్భుతమైన బ్యాటింగ్ ను ప్రదర్శించి 24 పరుగులు చేశారు. 43 పరుగుల తేడాతో పోలీస్ జట్టు ప్రెస్ క్లబ్బు జట్టు పై విజయం సాధించారు.ఈ మ్యాచ్ లో బెస్ట్ బౌలర్ శ్యామ్ సుందర్ , ఉత్తమ బ్యాట్ మెన్ కిరణ్ పాల్ లకు సిపి సాయి చైతన్య మరియు అదనపు కలెక్టర్ అంకిత్ లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ జి. బస్వా రెడ్డి , నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, సిఐలు ఎస్సైలు పత్రిక ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూరు మండల పచ్చల నడు కుడ గ్రామంలో 2025 -26 గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో భాగంగా మత్స్యకారులకు నడుకూడా పెద్ద చెరువులో రెండు లక్షల276,000 చేప పిల్లలు చెరువులో వేయడానికి పంపిణీ జరిగిందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్ తెలిపారు. ఈ చేప పిల్లల పంపిణీ వల్ల మత్స్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చేపలను చెరువులో వేసే కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, ఫిషర్ మెన్ ఫీల్డ్ ఆఫీసర్ నాగేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, ఉపసర్పంచ్ రఘు, కాంగ్రెస్ పార్టీ గట్టులతల నర్సారెడ్డి ,పోగుల గంగాధర్, జిల్లా భూమన్న,లింగేశ్వర్, నెహ్రూ,గడ్డల నరసయ్య, అలీముద్దీన్, చిన్న ముత్తెన్న, పాలెం రవీందర్,చీపురు మోహన్, రిజ్వాన్ ,ఇమ్రాన్ ,చిన్న రాజన్న, మత్స్య సంఘు సభ్యులు మత్స్య సంఘు సభ్యులు పాల్గొనడం జరిగినది.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జంగంపల్లి విద్యార్థులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగం పల్లి గ్రామంలో ఉన్న ప్రజ్ఞ విద్యాలయానికి చెందిన 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్ 8,10,12 విభాగాపు పోటీలలో జిల్లాస్థాయిలో ముగ్గురు ప్రథమ, నలుగురు ద్వితీయ, ఐదుగురు తృతీయ స్థానాలలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పాఠశాలకు విరాళం

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్,సిర్పూర్ జడ్పిఎచ్ఎస్ లో ఉపాధ్యాయురాలు లలిత గిరీష్ పదవీ విరమణ పొందుతన్న సందర్బంగా పాఠశాలకు రూ. 38వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో జాతీయ స్థాయిలో రాణిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. సర్పంచ్ గౌతమి, ఉప సర్పంచ్ భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, వీడీసీ ప్రతినిధులు కిషన్, గంగాధర్, ఉపాధ్యాయులు నరేష్ రావు, శ్యామల మోహన్, శ్రీనివాస్, గంగా ప్రసాద్, వసంత, వందన, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యుడు

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని తిప్పపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మండల నేత్ర వైద్యుడు డాక్టర్ రవీందర్ పటేల్ నేత్ర పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి చూపు సరిగా కనిపించని విద్యార్థులను గుర్తించి, వారికి తగిన సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. అవసరమున్నవారికి కంటి అద్దాలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ సాధన, ఏఎన్ఎం సాధన, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా "పతంగుల పండుగ"

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కామారెడ్డి లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు"పతంగుల పండుగ" ( కైట్ ఫెస్టివల్ ) వేడుకలను కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,మారుతున్న కాలంలో మన సంప్రదాయాలను మర్చిపోకు ండా, విద్యార్థులలో సృజనాత్మకతను, ఉల్లాసాన్ని నింపడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఆకాశమంతా రంగురంగుల గాలిపటాలతో విద్యార్థులు పోటీపడి గాలిపటాలను ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు. ఈ వేడుకల్లో, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు,ఆంగ్ల అధ్యాపకులు సత్యనారాయణ కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 12వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ సందర్శన

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను 12వ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియజిత్ సూర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి క్యాడెట్లు ప్రదర్శించిన డ్రిల్ మరియు గౌరవ వందనాన్ని కమాండింగ్ ఆఫీసర్ తిలకించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. కమాండింగ్ ఆఫీసర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ తో సమావేశమై ఎన్సిసి



కార్యకలాపాలు, విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. అనంతరం యూనిట్ నిర్వహణ, క్యాడెట్లు ప్రగతికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. ఎన్.సి.సి విభాగం నిర్వహణలో మరియు విద్యార్థులను తీర్చిదిద్దడంలో చూపుతున్న చొరవకు గాను ఎన్.సి.సి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఏ. సుధాకర్ ను కమాండింగ్ ఆఫీసర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పర్యటనలో 12వ తెలంగాణ బెటాలియన్‌కు చెందిన సుబేదార్ మేజర్ రచపాల్ సింగ్, ట్రైనింగ్ ఆఫీసర్ శెల్క్ మహోదయ మరియు పెద్ద సంఖ్యలో ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో " ముగ్గుల పోటీల్లో " విద్యార్థినుల ప్రతిభ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని 'రంగోలి' (ముగ్గుల పోటీలు) కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా కళాశాల ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది. ఈ పోటీల్లో కళాశాల విద్యార్థినులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. కేవలం సంప్రదాయ ముగ్గులే కాకుండా, సామాజిక సందేశాలను ప్రతిబింబించేలా, కళాత్మకమైన రీతిలో తీర్చిదిద్దిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు చదువుతో పాటు మన ఆచార వ్యవహారాలను, కళలను గౌరవించాలని, విద్యార్థినుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కమిటీ కన్వీనర్ శ్రీవల్లి సమన్వయకర్తలుగా వ్యవహరించి విద్యార్థినులను ప్రోత్సహించారు. వివిధ విభాగాలకు చెందిన మహిళా అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రకటించారు.

## పాఠశాలకు కుర్చీలు, స్టీల్ ప్లేట్ల వితరణ

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం అంక్సాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు ఇటీవల పదవి విరమణ పొందిన సరస్వతి అంబుజా గంగామణి ఉపాధ్యాయునీ లు పాఠశాలకు 20 కుర్చీలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ అంక్సాపూర్ ఉన్నత పాఠశాలకు కాంప్లెక్స్ పరిధిలో గల వివిధ పాఠశాలలు పనిచేసే ఈ మధ్యనే పదవి విరమణ పొందినటువంటి ఉపాధ్యాయినీలు కుర్చీలను వితరణ చేయడంతో వారికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాఠశాలలో చదివి న విద్యార్థి రత్నపురం అక్షయ్ పడగల్ గ్రామ నివాసి పాఠశాలకు అవసరం నిమిత్తం 50 స్టీల్ ప్లేట్లు అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా వారికి కూడా పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన కనీస అవసరాలను ఈ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేస్తూ పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్నందుకు వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రవిచందర్, రఘునాథ్ ,శ్రీదేవి, రాజేంద్ర, కాంతయ్య, శ్రీలక్ష్మ, దేవరాజ్, సదాశివ్, వినోద్, యమునా ,దేవ సుకన్య ,జాన్సన్ ,వేణుగోపాల్ రెడ్డి, రాజు, సిఆర్పి మూర్తి , మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవి సంరక్షణ వాలంటీర్లకు అవగాహన సదస్సు

**సూర్య నస్రుల్లాబాద్**




బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో అడవి సంరక్షణ వాలంటీర్లకు శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని బాన్సువాడ రీజియన్ ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ మరియు కళాశాల బోటనీ విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎండి. హబీబ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO)మాట్లాడుతూ, అడవుల్లో వృక్షలు,జంతువుల మధ్య ఉన్న పరస్పర సంబం ధాన్ని వివరిం చారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ప్రతి సంవత్సరం నిర్వహించే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ ప్రాముఖ్య తను తెలియజేస్తూ, పులుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. డి. సంతోష్, FRO మాట్లాడుతూ ఆల్ ఇండి యా టైగర్ ఎస్టిమేషన్--2026 కార్యక్రమంలో భాగంగా బాన్సు వాడ డివిజన్ పరిధిలోని అడవుల్లో వృక్షలు,మొక్కలు, జంతువులు,పులులు మొదలైన వాటి లెక్కింపులో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తారని, అందుకు అవసరమైన జాగ్రత్తలు, విధానాలపై అవగాహన కల్పించామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. గంగాధర్ మాట్లాడుతూ, అడవుల్లో సర్వే చేస్తున్న సమయంలో విద్యార్థులు, వాలంటీర్లు తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలను వివరించారు. బోటనీ విభాగాధిపతి డాక్టర్ డి. రాజేష్ మాట్లాడు తూ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, బోటనీ విభాగం మధ్య కుదిరిన ఎంవోయూ ప్రకారం ఈ కార్యక్ర మం నిర్వహించామని, అడవు ల సంరక్షణలో కళాశాల వాలంటీర్ల సేవలు ఎంతో విలువై నవని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రేఖ, డాక్టర్ విట్టల్, ఆర్. కృష్ణ, పోతురాజు శ్రీనివాస్, బాన్సువాడ డివిజన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె అందాలను మైమరిపించిన విద్యార్థులు

**సూర్య బాల్కొండ**



బొమ్మరిల్లు. హరిదాసు కీర్తనలు. పూరి గుడిసెల్లో పొంగలి తయారీ... సోది వినిపించే సోధమ్మల అభినయాలు. చిన్నారులకు భోగి పళ్ళు. గొబ్బెమ్మ ముగ్గులు. తిరగలితో చేసిన పిండి వంటలు గంగిరెద్దుల ఆటలు. వెరసి ఈ రెండు పాఠశాల విద్యార్థులు పల్లె అందాలను మైమరిపించారు.
యాంత్రిక జీవన స్థితిగతుల్లో పల్లె అందాలు, పల్లెల్లో ఆదరణ కోల్పోతున్న పండుగలను వచ్చే తరానికి గుర్తుండేలా బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర, మదర్ తెరిసా హై స్కూల్ విద్యార్థులు సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. చిన్నతనంలో ఆడుకున్న అనేక బొమ్మలతో బొమ్మల కొలువును, తాటాకులతో పూరి గుడిసెను, తిరగలితో చేసిన పిండి వంటలను , హరిదాస్ చెక్కభజనలు, సోధమ్మల భవిష్యవాణి అభినయాలతో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. దాదాపు 120 మంది పైగా చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ కే రామలక్ష్మ భోగి పళ్ళు పోసి ఆప్యాయతను అనురాగాన్ని అందించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ కె నరసింహారెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రకృతి మనకు అనేక విధాలుగా సహకరిస్తుందని, ప్రకృతికి అనుగుణంగా మన ఆచార వ్యవహారాలు, పండుగలు దాగి ఉన్నాయని వాటిని భవిష్యత్తు తరాలకు గుర్తుండాలని ఈ సంక్రాంతి వేడుకలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ కే సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తె.వి.వి. పరిధిలోని డిగ్రీ రెండవ సెమిస్టర్

## ఆంగ్లం సబ్జెక్టు మెటీరియల్ ఆవిష్కరణ

**సూర్య ఇందూరు**



తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ రెండవ సెమిస్టర్ ఆంగ్ల పాఠ్యాంశాల మెటీరియల్ ను జి.జి. కళాశాల ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా:దండు స్వామి సంపాదకత్వంలో కొత్త సిలబస్ అనుగుణంగా(ప్రోవెస్ ఇన్ ఇంగ్లీష్ )రూపొందించిన మెటీరియల్ ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్:పి. రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రంగరత్నంతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. తె.వి.వి. ఆచార్యులు కె.వి.రమణాచారి, సమత విద్యార్థులకు ఉపయోగకరంగా మెటీరియల్ రూపొందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రచయితలు నాగజ్యోతి,ప్రతిభ, దస్తప్ప,అధ్యాపకులు రాజశేఖర్,నిఖత్ ఫాతిమా,లావణ్య, మౌనిక,సన్నీత్, వసంత్,స్థిత ప్రజ్ఞ పాల్గొన్నారు.

## దూపల్లి లో ఉపాధి హామీ గ్రామసభ

**సూర్య రెంజల్**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక గ్రామసభ ను సర్పంచ్ ధనూరి నరసవ్వ సమక్షంలో నిర్వహించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక గ్రామసభ ను సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. సంవత్సరం పాటు నిర్వహించిన ఉపాధి హామీలో జరిగినటువంటి పనుల యొక్క వివరాలను సభలో తెలిపారు. ఉపాధి హామీ ద్వారా వేతనాలు పొందిన కూలీల వివరాలను కూడా తెలిపారు. ఉపాధి హామీ నిర్వహించడం ద్వారా గ్రామాన్ని అభివృద్ధి కొరకు నిధులు కూడా మంజూరు కావడం జరుగుతుందని సభలో తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ రాణి, వాడు సభ్యులు అజయ్, లక్ష్మణ్, నాగరాజు, జమీర్, పంచాయతీ కార్యదర్శి షేక్ సలాం, కరోబార్ కిరణ్, ఉపాధి హామీ తనిఖీ నిర్వాహకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మేకలకు గొర్రెలకు మసూచి టీకాలు

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండలం లోని లక్కోర మరియు అమీనాపూర్ గ్రామంలో గొర్రెలకు మరియు మేకలకు ఉచిత అమ్మ తల్లి టీకాలు వేయడం జరిగింది అని మండల పశు వైద్యాధికారి సంతోష్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి అపర్ణ రాజు, మరియు ఉపసర్పంచ్, ఆత్మరాం పాల్గొన్నారు. మరియు అమీనపూర్ సర్పంచ్ సౌందర్య ఉప సర్పంచ్ స్వామి గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతు టీకా లు తప్పు కుండా వేసుకొని జీవాలనూ కాపాడు కోవాలి వారు సూచించారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది గంగాధర్, దయానంద్, జావీద్ పాల్గొన్నారు.

## టెట్ రద్దు చేయాలని నిరసన ప్రదర్శన

**సూర్య బాల్కొండ / మెండోరా**



ఆల్ ఇండియా ఉపాధ్యాయ సంఘాల ఐక్యకార సమితి పిలుపుమేరకు,టెట్ నుండి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని,సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఒపీఎస్( పాత పెన్షన్ విధానాన్ని పునర్దరించాలని ) అమలు చేయాలని,ఎన్ఇపి -2020 ను రద్దు చేయాలని, ఎం ఎల్ సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని తదితర డిమాండ్ల సాధనకు మెండోరా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శుక్రవారం ఉపాధ్యాయ బృంద సభ్యులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్ ప్రధానోపాధ్యాయులు మంత్రి రమేష్,శమంత పాఠశాల ఉపాధ్యాయులు ధర్మేందర్ రాజేశ్వర్ కవిత శారద సుజాత,రాజ్యలక్ష్మ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఓ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారు,....ఆరు గ్యారంటీలు ఏవీ..?

**- రైతు బంధు,లేదు,పండిన, వడ్ల పంటలకు బోనస్ లేదు - ఈ నెల 18 వ తేదీలో రైతు బంధు,వేయాలి**

**- రైతు బంధు ఇవ్వకుంటే కలెక్టర్ కార్యాలయం ను ముట్టడిస్తాం - ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

**సూర్య ఎల్లారెడ్డి**

రైతుల సమస్యలపై,బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమంలో రైతుల సంక్షమం కోసం బిఆర్ఎస్ పార్టీ, ఎంతో కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సమస్యలపై ధర్నా చేపట్టారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలకు ప్రజా ప్రభుత్వ పాలనలో ఎటువంటి ఆటంకం తలెత్తకుండా రైతులకు కేసీఆర్ కంటే ఎక్కువ రైతుబంధు పదివేలకు బదులు 15 వేల రూపాయలు రైతుబంధు వేస్తానని అలాగే మహాలక్ష్మి పథకము కొత్త పెన్షన్లు వంటి సంక్షమ పథకాలు అంటూ ఎన్నో మాయ మాటలు చెప్పి నీరుగారిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు ప్రజలు బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మొన్న కురిసిన భారీ వర్షాలకు 8 మండలాల్లో సుమారు కొన్ని ఎకరాల భూమిలో ఇసుకమేటలు వేసాయని, అక్కడక్కడ రహదారులు కొట్టుకపోయాయాని ఎల్లారెడ్డి మండలానికి దగ్గరలో ఉన్న లింగంపేట్ మండలంలో లింగంపల్లి వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధాన రహదారి వంతెన దెబ్బతినడంతో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకొచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఇప్పటివరకు ఆ వంతెన నిర్మాణం కూడా చేపట్టని దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నారని పేపర్ మీద ఫ్లెక్సీల మీద ఫోటోలు పెట్టి ఫోజులు కొట్టడం కాదు నిన్న జరిగిన నాగిరెడ్డిపేట మండలంలోని ఓ పాఠశాలలో విద్యార్థులకు భోజనం పట్ల అస్వస్థత గురై ఇబ్బందులు పడ్డ విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోనీ ఎమ్మెల్యే ఈరోజు కస్తూర్బా గాంధీ పాఠశాలలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం



తో పిల్లలు ఎంతో అవస్థలు పడుతున్నారని కనీసం విద్యావ్యవస్థ పట్ల కూడా మమకారం చూపని స్థానిక ఎమ్మెల్యే ఎందుకు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కనీసం 400 మీటర్ల దూరం ఒక బ్రిడ్జిని నిర్మాణం చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీ, పాలనలో ఎల్లారెడ్డిలో ఆరు కోట్ల రూపాయలతో అధునాతన నూతన ఆసుపత్రి నిర్మాణం ఐదు కోట్ల రూపాయలతో ఎల్లారెడ్డి బస్టాండ్ భవనం ఎల్లారెడ్డిలోసుమారు 350 ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గల్లీకి సిసి రోడ్డు నిర్మాణం ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో ప్రతి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం బిఆర్ఎస్ పార్టీ పాలనలో జరిగిందని, నేడు ఎల్లారెడ్డి పట్టణంలో నిర్మాణం అవుతున్న ట్యాంక్ బండ్ కూడా బిఆర్ఎస్ పార్టీ పాలనలోనే మంజూర అయిందని ఎవరికో పుట్టిన పిల్లలను మా పిల్లలన్నట్టు ఫోటోలు పెట్టుకుని చెప్పుకోవడం సిగ్గుగా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు రక్షత మంచినీరు కూడా కరువైంది గ్రామాలలో నీరు సరిగ్గా రాకపోవడం బురద నీరు రావడం ఏమిటని హెచ్చరించారు. ఈనెల 18వ తారీకు వరకు రైతుల ఖాతాలలో రైతుబంధు డబ్బులువెయ్య కుంటే జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కున్నంత అనుభవం రియల్ ఎస్టేట్ వ్యాపారి రేవంత్ రెడ్డికి ఏం తెలుసని మండిపడ్డారు. శాసనసభకు ఎన్నికై రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటికీ కూడా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పట్టణంలో ఒక ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన పాపానపోని ఎమ్మెల్యే అని అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో ఉన్న వస్త్ర వ్యాపారులకు ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు వల్ల ఎంతో నష్టం వాటిల్లుతుందని ఉచిత బస్సు రావడంతో మహిళలు కామారెడ్డి ఇతరేతర ప్రాంతాలకు వెళ్లి వస్త్రాలు కొనుగోలు చేయడం పట్ల ఎల్లారెడ్డి పట్టణం వెనుకబడిపోతుందని వస్త్ర వ్యాపారులు తమ గోడు వెలబోసుకుంటున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల పాపం కుటుంబం గడుపుకోవడానికి తెచ్చుకున ఆటో యజమానులు కూడా అవస్థలు తప్పడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఏ ఒక్క పథకం కూడా చేసిందేమీ లేదని ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని రానున్న రోజుల్లో తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రజలకు కేసీఆర్ పెద్ద తండ్రిగా ఉంటాడని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు . అనంతరం ఎల్లారెడ్డి హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్త, ఎల్లారెడ్డి మాజీ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఏగుల నర్సింలు, మతమాల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తాడ్వాయి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కపిల్ రెడ్డి, లింగంపేట్ మాజీ ఎంపీపీ ముదాం సాయిలు , గాంధారి మండల అధ్యక్షుడు మాజీ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు సత్యం, తానాజీ రావు శివాజీ రావు, ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట్ మండలాల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మ ఆలయం వద్ద అన్నదానం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల దర్యాపూర్ మహాలక్ష్మ ఆలయం వద్ద శుక్రవారం సోషల్ వర్కర్ ఒడ్డే రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 4 వందల మంది భక్తులు పాల్గొని అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి దీవెనలను పొందారు. ఈ సందర్భంగా దాత ఒడ్డే రవి మాట్లాడుతూ. ప్రతి రెండవ శుక్రవారం మహాలక్ష్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు పొందాలని సూచించారు. అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఒడ్డే రవి ని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ రాజ్, జడల దేవరాజ్, జడల నరేష్, కొండపల్లి పురుషోత్తం, చింటూ, ప్రశాంత్, చిన్న శ్రీనివాస్, జగన్, సాయి, గుంజ సత్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- జిల్లా మున్నూరుకాపు అధ్యక్షులు ధర్మపురి సంజయ్**

**సూర్య ఇందూరు**



ఇటీవల జరిగిన స్థానికసంస్థల ఎన్నికలలో సర్పంచ్ వార్డు సభ్యులుగా గెలుపొందిన లుగా, మున్నూరుకాపు సామజిక వర్గానికి చెందిన ప్రజాప్రతి నిధులను ఘనంగా సన్మానించుకుంటామని జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు.శుక్రవారం అయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంజయ్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన మున్నూరుకాపు ప్రజాప్రతినిధులను ఈ నెల 11 వ తేదీన ఆర్ ఆర్ చౌరస్తా నుండి భారీ ర్యాలీగా తీసుకువచ్చి శివాజినగర్ లోని శంకర్ భవన్ పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని మున్నూరుకాపు కులస్థులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమం ద్వారా మున్నూరు కాపుల ఐక్యతను చాటు కోవడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆకుల చిన్న రాజేశ్వర్,ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ధనలక్ష్మ గ్రామ సంఘం సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా సిసి వెన్న మురళి మాట్లాడుతూ వ్యాపార ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కొరకు బ్యాంకు స్త్రీ నిధి గ్రామ సంఘాల ద్వారా విరివిగా రుణాలు ఇవ్వడం జరుగుతుంది అని వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వం కోటి మంది మహిళలను సంఘాలలో చేర్పించాలని ఆదేశాలతో గ్రామంలోని పేద నిరుపేద మహిళలను గుర్తించి వారిని మహిళా వృద్ధుల కిషోర బాలికల వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేయాలని తెలియజేయ డం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు రాజశ్రీ వివోఏ కావ్య. మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సన్ వే పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని సన్ వే పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో సంప్రదాయ దుస్తులతో అలరించారు. అనంతరం బాలికలకు ముగ్గుల పోటీలను, బాలు రకు గాలిపటాల పోటీలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో సంక్రాంతి సంబరాల ను ఘనంగా నిర్వహిస్తామని చిన్నారులకు భోగి పండ్లను పోయడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ పరమేశ్వర్, రాములు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచిత గాలిపటాలు పంపిణీ

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని హాసాకొత్తూర్ గ్రామంలో యూపీఎస్ ప్యాట మారుతి నగర్, స్కూల్ విద్యార్థు లకు సంక్రాంతి పండగ పురస్కరిం చుకొని సెలవుల రోజుల్లో పిల్లలు పండగకు గాలిపటాలు ఎగురా వేస్తారు కావున, రెండు స్కూల్ విద్యార్థులకు,ఉచితంగా తన సొంత డబ్బులతో వెంకట్ రెడ్డి మెస్త్రీ గాలిపటాలు విద్యార్థులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ముఖ్య విషయం గుర్తుకు చేశారు.గాలిపటాలు ఎగరవేసే సమయంలో సాధారణ ఇంట్లో వాడుకునే దారం మాత్రమే వాడాలని, చైనా మాంజా ప్రాణాలకు హాని చేస్తుంది కావున మంజా వాడకూడదని, మీరు ప్రమాద ంలో పడి,ఇతరులను ప్రమాదంలో పడనివ్వకుండా చూడాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచించారు. అంతే కాకుండా ఎవరైనా కిరాణా దుకాణంలో ఎక్కడైనా సరే మంజా విక్రయిస్తే మాకు తెలుపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షుడు కిషన్ గౌడ్, మహిపాల్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో క్రీడాకారులను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ, క్రీడలలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు,మాజీ డిసిసిబి అధ్యక్షులు ఎడ్ల రాజా రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలం లోని రామేశ్వర్ పల్లెలో సీఎం కప్ క్రీడా పోటీలకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చేపురి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, సిద్ది రామే శ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ డైరెక్టర్ నాగర్తి రమేష్, వార్డు సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన " డీసీసీ " కార్యాలయం ప్రారంభం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన డీసీసీ కార్యాలయంను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మకాంత్ రావ్లు ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులుగా ఏలే



మల్లిఖార్జున్ పదవి భాధ్యతలు స్వీకరించారు. జీ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్, మామిళ్ళ అంజయ్య,మాజీ ఎంపీటీసీ, నిమ్మవిజయకుమార్, గోనె శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,చాట్లా వంశీ,




పిడుగు సాయిబాబా, సలీం, తాటి ప్రసాద్, రవీందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు, మహేష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు లిఅర్బన్ ఎమ్మెల్యే శ్రీయుత గౌరవనీయులైన ధన్ పాల్ సూర్యనారాయణ గారులి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 91 మందికి 23,07,000 రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగింద న్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు.తన నియోజకవర్గంలో



ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తు న్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు..బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో సగం వరకు ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు.అదేవిదంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా నియోజకవర్గ ప్రజల కోసం కృషి చేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మ నారాయణ, బీజేపీ నాయకులు న్యాలం రాజు, ఇల్లేందుల ప్రభాకర్, మాస్టర్ శంకర్, ఇప్పకాయల కిషోర్, నారాయణ యాదవ్, పుట్ట వీరందర్, శివునూరి భాస్కర్, అంత రెడ్డి హరీష్ రెడ్డి, బాబీసింగ్, గుండా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ టూర్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-విద్యార్థినులకు కలెక్టర్ హితవు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జరిగే ఉద్యాన్ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వీలుగా ఏర్పాటు చేసిన స్టడీ టూర్ (అధ్యయన యాత్ర)ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులకు హితవు పలికారు. సికింద్రాబాద్, బొల్లారం లోని రాష్ట్రపతి భవన్ లో నిర్వహిస్తున్న ఉద్యాన్ ఉత్సవ్ లో ప్రదర్శనలను తిలకించేందుకు వీలుగా ప్రభుత్వం తరపున మోపాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన 52మంది విద్యార్థినులను జిల్లా యంత్రాంగం తరపున ఎంపిక చేశారు. వీరిని శుక్రవారం ప్రత్యేక బస్సులో రాష్ట్రపతి భవన్ కు పంపించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విద్యార్థినులు వెళ్తున్న బస్సుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి పచ్చ జెండా ఊపారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యాన ఉత్సవ్ లో ఎన్నో రకాల పుష్పాలు, మొక్కలను ప్రదర్శనలో ఉంచుతారని, వాటి గురించి అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. కాగా, స్టడీ టూర్ కు వెళ్తున్న బాలికలకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, ఉద్యానవన శాఖ ఏ.పీ.డీ భారతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, మండలంలోని బాగిర్తిపల్లి గ్రామ సర్పంచ్ గంగయ్యగారి నర్సింలు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు

## ఆధునిక తెలంగాణ సాహిత్యం సమాజ మార్పునకు సహకరిస్తుంది

**-జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆధునిక తెలంగాణ సాహిత్యం సమాలోచన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ఆధునిక తెలంగాణ సాహిత్యంపై సమాలోచన కార్యక్రమాన్ని దోమకొండ కోటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెలుగులోకి వచ్చిన సాహిత్యం ప్రజల జీవన విధానాన్ని, వారి ఆలోచనలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఆధునిక తెలంగాణ సాహిత్యం సమాజంలో మార్పుకు దోహదపడుతూ, నూతన తరానికి స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. సాహిత్య సృష్టికర్తలు సామాజిక బాధ్యతతో రచనలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాహిత్య ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను సాహితీ వేత్తలు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించిన శాసనసభ్యులు

**- కాటిపల్లి వెంకట రమణారెడ్డి**

**-ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు అభినందనలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహిస్తున్న 53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన - ఇన్స్పైర్ ప్రాజెక్ట్ ప్రదర్శన స్థానిక శాసనసభ్యులు తాటిపల్లి వెంకటరమణారెడ్డి సందర్శించారు, ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ప్రదర్శన చూసి వాళ్లతో మాట్లాడిన అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నలుమూలల నుండి వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులు గురువులు అనుభవజ్ఞులు అందరికీ కామారెడ్డి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువకులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**- సర్పంచ్ ధర్మతేజ**

**సూర్యబీర్కూర్**



యువకులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తేనే సమాజంలో అత్యున్నత గౌరవం పొందుతారని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలను ప్రారంభించి ఆటగాళ్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహణకు శ్రీకారం చుట్టిన యువకులకు అభినందించారు. ఈ రోజులలో గ్రామాలలో క్రికెట్ టోర్నీని మాత్రమే నిర్వహిస్తున్నారని, కబడ్డీ పోటీలను కూడా నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని, ఆటలలో రాణించాల్సిన యువకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ సింగ్, శివ, బాలకృష్ణ, సంతోష్, రమేష్, కొర్రి కృష్ణ, బండ సాయిలు, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ హయంలోనే ఫార్మా కంపెనీలు వచ్చాయి

**సూర్య- బిక్కనూర్**



మండలంలో బిఆర్ఎస్ హయంలోనే ఫార్మా కంపెనీలు వచ్చాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2009 నుండి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గంప గోవర్ధన్ ఉన్నారని, గత పది సంవత్సరాలుగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ సర్పంచులు ఉన్నారని, ఫార్మా కంపెనీలకు బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అనుమతులు లభించాయని, నూతనంగా ఏర్పాటు చేయదలచిన ఫ్యూజాన్ హెల్త్ కేర్ కెమికల్ ఫార్మా కంపెనీ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించిందని, మొన్న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముక్తకంఠంతో ఫార్మా కంపెనీ వద్దని చెప్పామని, మండలంలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, కొందరు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తున్నారని, ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు లింబాద్రి, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ యూత్ నాయకులు రాజబాబు గౌడ్, తుడుం జీవన్ తదితరులు ఉన్నారు

## బాధితలకు పర్మార్శించిన సర్పంచ్,ఉపసర్పంచ్

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన దమ్మి లక్ష్మ నివాస గృహం షార్ట్ సర్క్యూట్ కాలిపోయిందని ఈవో శ్రావణ్ కుమార్ తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కౌడ రవీందర్, ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్ లు శుక్రవారం బాధితులను పారమర్శించి సర్పంచ్ 50 కిలోలు ఉపసర్పంచ్ 50 కిలోల బియ్యం అందజేశారు. జిపీవో మాణిక్యం పంచానం నిర్వహించారు.వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు వారిని పారమర్శించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,కాంగ్రెస్ నాయకులు, వాహబ్,నగేష్,గుండా బాలకిషన్, రవి,శంకర్, ఖాసీం,నారగౌడ్,పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై సీసీఎస్ టీం మెరుపుదాడి

**సూర్య ఇందూరు**



వ్యభిచార గృహాలపై సీసీఎస్ సిబ్బంది మెరుపుదాడి చేశారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని ఆరో టౌన్ పరిధితో పాటు, నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచారం గృహాలపై రైడ్ చేశారు.ఈ సమయంలో నలుగు విటులతో పాటు ఐదుగురు విటురా ళ్లను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ. 27,290లతో పాటు ఎనిమిది సెల్? ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని ఆయా పోలీస్ స్టేషన్?కు అప్పగించారు.

# మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలి

- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి -ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు -పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇదివరకటితో పోలిస్తే జిల్లాలో ఉత్తీర్ణత మెరుగుపడిందని, ఇదే స్ఫూర్తితో ప్రస్తుత విద్యా సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదయ్యేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సావిత్రి బాయి పూలే 195 జయంతి వేడుకలకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా అత్యుత్తమ సేవలు అందించిన మహిళా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తోందన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే విషయంలో ప్రభుత్వం ఎంతమాత్రం రాజీ పడబోదని స్పష్టం చేశారు. సుమారు 200 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువతకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా సాంకేతిక విద్యను ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తోందని తెలిపారు. చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఇటీవలే ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు కూడా తమ బాధ్యతను గుర్తెరిగి



నాణ్యమైన విద్యను బోధిస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. పాఠశాల దశలోనే బలమైన పునాది పడితే, విద్యార్థులు ఉన్నత విద్యను ఆసక్తితో అభ్యసించి అత్యున్నత శిఖరాలను అధిరోహించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. తమ సొంత ఇంటిని తీర్చిదిద్దుకునే విధంగానే సర్కారీ బడులలో ప్రమాణాలు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. అన్ని ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. చక్కగా పనిచేసే వారిని తప్పనిసరిగా ప్రోత్సహిస్తామని, ప్రతి ఒక్కరు తమ విధులకు పూర్తి న్యాయం చేస్తూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు సైతం ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. వార్షిక పరీక్షలు సమీపించిన దృష్ట్యా, రానున్న రెండు నెలలు గట్టిగా కృషి చేస్తూ పదవ తరగతి ఫలితాలలో జిల్లాను ముందంజలో నిలుపాలని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటును అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థి దశలో పదవ తరగతి ఎంతో కీలకమైనదని, వారికి ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తూ సరైన దిశానిర్దేశం చేస్తే చక్కటి మార్గంలో పయనిస్తూ భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటారని, లేనిపక్షంలో పెడద్రోవ పట్టే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రుల కంటే బడులలో ఉపాధ్యాయుల వద్దే విద్యార్థులు ఎక్కువ సమయం గడుపుతారని గుర్తు చేశారు. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, చదువు పట్ల ఆసక్తి, ఏకాగ్రత చూపేలా గురువులు మార్గనిర్దేశం చేయాలని హితవు పలికారు. చదువులో ఒకింత వెనుకబడిన పిల్లలను చిన్నచూపు చూడకుండా, అలాంటి వారి పట్ల సానుకూల దృక్పథాన్ని కనబరుస్తూ మరింతగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రతి బడిలో నాణ్యమైన విద్యా బోధన జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠశాలల్లో మరింత మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఈ దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా వసతుల కొరత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఎస్సెస్సీలో మెరుగైన ఫలితాల సాధన, అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు. విద్యార్థుల ప్రయోజనం కోసమే ముఖ గుర్తింపు (ఎఫ్.ఆర్.ఎస్)తో కూడిన హాజరు విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యం ఎంతమాత్రం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాకు చెందిన 285 మంది విద్యార్థిని, విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐ.టీలో ప్రవేశాలు పొందడం ఎంతో గొప్ప విషయం అని, ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ అద్వితీయ ఫలితాలు సాధించి, మరింత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, రాష్ట్ర సహకార సంఘాల ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఎం.ఈ.ఓలు,

## క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు

**సూర్య- బిక్కనూర్**



గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు, సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు మండలంలోని బాగిర్తిపల్లి గ్రామ సర్పంచ్ గంగయ్యగారి నర్సింలు చెప్పారు. శుక్రవారం సీఎం కప్ అవగాహన కోసం గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలను ప్రోత్సహించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని, ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల కోసం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తు ందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## వివేకనందుని మాటబిఏబీవీపీ బాట

-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో స్థానిక ఆదర్శ పాఠశాల ఆవరణలో శుక్రవారం అఖిలభారత విద్యార్థి పరిషత్ ఎల్లారెడ్డి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ అనిల్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచంలోనే భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి,ప్రపంచ వేదికగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు నిలబెట్టిన వ్యక్తి అని అన్నారు.వివేకానంద యువతకు ఎంతో ఆదర్శమని అందుకే జనవరి 12వ రోజున అతని జన్మదిన సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటారని,యువతకు ఒక దిక్సూచి , అన్నారు. స్వామి వివేకానంద వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులను ఇస్తే దేశ భవిష్యత్తు మారుస్తా అన్న వ్యక్తి అని,యువత సన్మార్గంలో మంచి బాటలో నడిచి మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి దేశాన్ని ప్రపంచ స్థాయిలో విశ్వగురు స్థానంలో కోరుకున్న వ్యక్తి వివేకానంద అని అన్నారు.ఈ కార్యక్రమంలో తులసి , వంశీ, జాషువా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామన్నపేటశ్రీ సంతోషిమాతను దర్శించుకున్న సుకవి కంకణాల రాజేశ్వర్

**సూర్య, వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన శ్రీ సంతోషిమాత దేవాలయాన్ని అదే గ్రామవాసి, "రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత" యువ చరిత్ర పరిశోధకుడు కంకణాల రాజేశ్వర్ కుటుంబ సమేతంగా శుక్రవారం శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా సంతాన నాగ దేవతలు, ఎత్తయిన హన్మాండ్లు గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి, ప్రధానాలయమైన శ్రీ సంతోషి మాత దేవాలయం చుట్టూ 11 ప్రదక్షణలు చేసి నారికేళం (కొబ్బరికాయ) కొట్టారు శ్రీ సంతోషిమాత ఆలయ పూజారి (ఆలయ అర్చకురా లు) శ్రీ రామోజీ గంగామణి మాతాజీ కంకణాల రాజేశ్వర్ కుటుంబ సభ్యులకు నుదుట తిలకం ధరింపజేసి, కంకణ ధారణ చేశారు. తీర్థప్రసాదాలు ఇచ్చి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సంతోషిమాత ఆలయ పూజారి గంగామణి మాతాజీ అమ్మ మాట్లాడుతూ కుటుంబ సభ్యులంతా ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని మాతాజీ దీవించారు.

## కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్గా ప్రమాణస్వీకారం

- ఎమ్మెల్యే మదన్మోహన్ ఆశీర్వాదం, ఆలయ అభివృద్ధికి శ్రీకారం
- నేడే ప్రమాణ స్వీకారం చేయనున్న ఆలయ కమిటీ చైర్మన్ చింతల శంకర్ నేత



**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన చింతల శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రామారెడ్డి మండలంలో ఉన్న కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్గా నేడే ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, గా చింతల శంకర్ నేత ఎమ్మెల్యే మదన్మోహన్ ఆశీర్వాదంతో పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. బాధ్యతలు స్వీకరించనున్న నూతన ఆలయ కమిటీ చైర్మన్ చింతల శంకర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో శాసన సభ్యులు మదన్మోహన్ కృషి వల్ల రామారెడ్డి మండలంలోని కాలభైరవ స్వామి ఆలయానికి చైర్మన్గా నాకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ధన్యవాదాలు తెలిపారు. నేడే ప్రమాణ స్వీకారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో జరగనున్నట్లు నూతన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్ నేత తెలిపారు. అందరూ ఆహ్వానితులేనని ఆయన కోరారు.

## బిజెపి నాయకురాలు కొండ మీరతాయి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

**సూర్య , నాగిరెడ్డిపేట్**

సంక్రాంతి పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకురాలు కొండ మిరతాయి ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చినరాజులు, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్,లు హాజరై క్రికెట్ ప్రీమియం లీగ్ క్రీడలను ప్రారంభించారు.ఈ క్రికెట్ పోటీలలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు జట్లు పాల్గొని క్రికెట్ ఆడినట్లు నిర్వాహకురాలు మీరా తాయి తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన మొదటి విజేత జట్టుకు 7 వేల 777 రూపాయలు, రెండవ జట్టుకు 5 వేల 555 రూపాయలు బహుమతిగా అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకురాలు కొండ మీరతాయి మాట్లాడుతూ..యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలనే



సంకల్పంతో ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల హన్మండ్లు, శ్రీనివాస్, శ్రీకాంత్, కిషన్, బోయిని బాలయ్య, అంజయ్య, ఈశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన కొరకు ఉపసర్పంచ్ చేయూత

**సూర్య, రెంజల్**



గ్రామంలో గంజాయి నిర్మూలన చేపట్టిందుకై ఉపసర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డి వినుత నిర్ణయం తీసుకున్నారు. రెంజల్ మండల కేంద్రం లో యువత గంజాయి వైపు వెళ్లకుండా ఉండేందుకై గ్రామంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు మరియు తాగినట్టు కనిపించిన సమాచారాన్ని ఉపసర్పంచ్ కు తెలిపినట్లైతే వారికి 5,000 నగదును చేయూతగా అందించడం జరుగుతుందని తెలిపారు. యువత గంజాయి వైపు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. పోలీసుల సహకారంతో కూడా గ్రామంలో గంజాయి నిర్మూలనకు కృషి చేస్తానని తెలిపారు.


# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందేలా చూడాలి

### - పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిపై కఠిన చర్యలు
### - ఇదే ఉత్సహంతో రాబోయే ఎంపిటిసి,జడ్పీ ఎన్నికల్లో పనిచేయాలి
### - ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ పార్టీ శ్రేణులకు పిలుపు

**సూర్య,లింగంపేట్**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందేలా చూడాలని నూతన సర్పంచులు,గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ సూచించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని జిఎన్ఆర్ గార్డెన్లో నియోజకవర్గస్థాయి నూతన సర్పంచులకు, కార్యకర్తలకు ఏర్పాటుచేసిన సన్మానసభ కార్యక్రమంలో పాల్గొని జ్యోతిని ప్రజ్వలించి కార్యక్రమాన్ని పరారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 209 గ్రామపంచాయతీలలో 176 స్థానాలు కాంగ్రెస్ సర్పంచులు గెలుపొందడం సంతోషకర విషయమన్నారు.ఇదే ఉత్సాహంతో రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పనిచేస్థ మంచి ఫలితాలు సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.46 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం కావడం రాష్ట్రంలోనే ఒక రికార్డు అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నూతన సర్పంచులు గ్రామాలను అభివృద్దే ధ్యేయంగా మంచి సుపరిపాలన అందించాలన్నారు.ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు,త్రాగునీరు,వీధి దీపాలు లాంటి కనీస సౌకర్యాలు కల్పించే విధంగా పనిచేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబందించి ప్రతి సర్పంచ్ కు పూర్తి సహకారం అందిస్తానన్నారు.సర్పంచులు గ్రామాల్లో హుందాగా వ్యవహరిస్థ పార్టీల కతీతంగా కలుపుకొని వెళ్లాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో అందర్నీ భాగస్వామ్యం చేయాలని అన్నారు.గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజల మన్ననలు పొందే విధంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. పార్టీకి వెన్నుపోటు పొడిచే కార్యకర్తలకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పార్టీకి కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు.



నియోజకవర్గంలో ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం తన ఆశయమని పేర్కొన్నారు.నెలకు రెండుసార్లు ప్రభుత్వ పాఠశాలలో జిపి పాలకవర్గం సభ్యులు మొత్తం వెళ్లి మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. సర్పంచులు అందరూ తమ విధులు పట్ల అవగాహన కలిగి ఉండి సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి పనిచేయాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కార్యకర్తలు భారీ పూలదండతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,ఎల్లారెడ్డి ఏంసి చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ జొన్నల రాజు, మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,గోకుల్ సాయిరాం,ప్రసాద్ గౌడ్, వంజరి ఎల్లమయ్య,సాయికుమార్,కుమార్,నగేష్, అట్టెం శ్రీనివాస్, సుప్పాల రాజు,8 మండల అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్లు,నూతన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ముందస్తు ఆరోగ్య పరీక్షలతో హృద్రోగాన్ని అరికట్టవచ్చు

### - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కార్యాలయంలో శుక్రవారం రోజు ముందస్తు ఆరోగ్య తనిఖీల్లో భాగంగా కార్డియాక్ మార్కర్ పరీక్షలు, రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షల్లో 32 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఇటీవలే నూతన జిల్లా వైద్యాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు. కాగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ సూచనల మేరకు కార్యాలయంలోని సిబ్బంది ఈ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ 50 సంవత్సరాలు దాటిన తర్వాత వివిధ రకాల పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. తద్వారా ఏమైనా చికిత్సలు అవసరం ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవచ్చని, ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ సత్యనారాయణ, హెచ్ఈఓ లు రాంకుమార్ ,శ్రీధర్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ లు, శ్యామ్ లు, మురళీధర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి... చికిత్స పొందుతూ మృతి

**సూర్య , నాగిరెడ్డి పేట్**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన కర్రోళ్ల రాజు (31) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కర్రోల్ల రాజు తన భార్య నందిని ఇద్దరు పిల్లలతో కలిసి హైదరాబాద్ లో కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడనారు. కాగా రాజు తన భార్య పిల్లలతో కలిసి తాండూర్ స్వగ్రామానికి వచ్చి, అనంతరం తన భార్య పిల్లలను మెదక్ లోని తన అత్తగారి ఇంటిలో వదిలిపెట్టి, తిరిగి స్వగ్రామానికి వస్తుండగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై ప్రమాదవశాత్తు బైకు అదుపు తప్పి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో రాజును కుటుంబ సభ్యులు స్థానికులు కలిసి చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు ఆయన తెలిపారు.మృతుని భార్య నందిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## వంట సిబ్బందికి వైద్య శిబిరం

**సూర్య జమ్మికుంట**

జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యా రోగ్య శాఖాధికారి విద్యా శాఖాధికార్ల ఆదేశాల మేరకు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వరుణ మండల విద్యా శాఖాధికారిణి హేమలత గార్ల ఆధ్వర్యంలో జమ్మికుంట గ్రామీణ పట్టణం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని అన్ని హాస్టల్స్ ల లోని వంట సిబ్బందికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు జమ్మికుంట లో ఉచిత వైద్య శిబి రం నిర్వహించారు ఈ వైద్య శిబిరంనకు వచ్చిన సిబ్బందికి అసంక్రా మిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, సర్వేయికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ సీజనల్ వ్యాధుల పై డాక్టర్ వరుణ అవగాహన కల్పించి నారు. అనంతరం వంట సిబ్బందికి 68 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగినది. చేతుల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వంట సిబ్బందికి అవగాహన కల్పించనైనది. వంట గదిలో సామానుల నిల్వల గురించి అవగాహన కలిగి వుండాలని సిబ్బందికి సూచించనైనది.

## శ్రీ శారదా శిశు మందిర్‌లో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు..

**రాజంపేట సూర్య**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాజంపేట్‌లోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సాంస్కృతిక సంప్రదాయాలను పెంపొందించాలనే ఉద్దేశంతో రంగవల్లిక (ముగ్గుల పోటీలు), గాలిపటాలు ఎగరవేయడం వంటి వివిధ పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి వాతావరణాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. గాలిపటాల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరినాథ్ మాట్లాడుతూ, భారతీయ పండుగల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు ప్రభాకర్, సుస్మిత, స్వప్న, నవ్య, సమీర, రేణుక, సుమలత, అఖిల, సౌజన్య తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలు విద్యార్థులకు మధుర జ్ఞాపకంగా నిలిచాయి.




## జనవరి 12న వేల్పూర్ శివాలయానికి రానున్న శ్రీ శ్రీ శ్రీ మంగి రాములు మహారాజ్

### - కార్యక్రమ అధికార ప్రతినిధి కంకణాల రాజేశ్వర్ మీడియాతో వెల్లడి

**సూర్య వేల్పూర్**



ఇందూరు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వేల్పూర్ పట్టణ రెవెన్యూ శివారు (సీతారాం పల్లె-అమీనాపూర్) ఆర్మూర్ వెళ్లే మార్గంలో గల శివాలయానికి "జనవరి 12 స్వామి వివేకానంద జయంతి" సందర్భంగా సోమవారం ఉదయం 11 గంటలకు నందిపేటకు చెందిన పలుగుగుట్ట శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు, పరమహంస పరివ్రాజకులు శ్రీ కేదారానందస్వామి బాలయోగి మంగి రాములు మహారాజ్ (శ్రీ శ్రీ శ్రీ మంగి రాములు మహారాజ్) వివేకానంద జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా వస్తున్నారని కార్యక్రమ అధికార ప్రతినిధి, ధార్మిక, ధర్మ ప్రచారకుడు, మీడియా ఇన్చార్జ్, కార్యక్రమ కన్వీనర్, సుప్రసిద్ధ వ్యాఖ్యాత కంకణాల రాజేశ్వర్ శుక్రవారం విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటలకు గురుపూజ ఉంటుంది. తదనంతరం అన్న ప్రసాద వితరణ అన్నదాన సత్రం ఆరంభం అవుతుంది. పిమ్మట మధ్యాహ్నం 1 గంటకు శివాలయం ట్రస్టు చైర్మన్ కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుంది. తర్వాత భగవద్గీత ప్రచారకర్తలకు సన్మానం గలదు. భగవద్గీత, ప్రశంసా పత్రాల పంపిణీ ఉంది. మధ్యాహ్నం 2 గంటలకు శివాలయం పీఠాధిపతిగా అవధూత రామకృష్ణానంద్ ప్రమాణ స్వీకారోత్సవం, 2:15 నిమిషాల నుండి ముఖ్యఅతిథి అమృత హస్తాలచే "దేశభక్తి-యువశక్తి" జ్యోతి ప్రకాశము. ధార్మిక, ఆధ్యాత్మిక అమృతభాషణ ఉన్యాసాలు ఉంటాయి. మధ్యాహ్నం 3 గంటలకు వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందని కంకణాల రాజేశ్వర్ వివరించారు. ఈ సత్కార్యాన్ని ఉమ్మడి ఇందూరు జిల్లాలోని దేవాలయ అర్చకులు, పూజారులు, పురోహితులు,ఆశ్రమ నిర్వాహకులు, సాధుసంతులు, స్వామీజీలు, జిల్లాలోని సమస్త హైందవ భక్తజనులు సద్వినియోగపరచుకొని కార్యక్రమాల్ని దిగ్విజయం చేయగలరని కంకణాల రాజేశ్వర్ సహృదయంతో జిల్లా ప్రజలను కోరారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించాలి

## - ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బోధన్ డివిజన్ లోని 113 అంగన్వాడీ కేంద్రాలకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ వారు ఉచితంగా గ్యాస్ పొయ్యిలు సమకూర్చారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో బియ్యం, ఇతర సరుకులు భద్రపరచుకునేందుకు అనువుగా ఉండే ప్లాస్టిక్ కంటైనర్లు స్థానిక నాయకుడు శరత్ అందించారు. బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, డివిజన్ లోని మిగతా అంగన్వాడీ సెంటర్లకు కూడా వీటిని సమకూరుస్తామని అన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని హితవు పలికారు. కోరిన మేరకు సదుపాయాలు సమకూరుస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగానే మినీ అంగన్వాడీలను అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. ఎక్కడ కూడా మహిళల కోసం ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీ ఉద్యోగులు తమ హక్కులు, బాధ్యతలను గుర్తెరిగి చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని, వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ తహసిల్దార్ విఠల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, బోధన్ సీడీపీఓ డి.పద్మ తదితరులు ఉన్నారు.



# పాలకవర్గ సమావేశంలో గ్రామ అభివృద్ధి పనులకు తీర్మానం

**సూర్య రెంజల్**



గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకై పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేపట్టినట్లు సర్పంచ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షురాలు లచ్చవార్ సుహాసిని నితిన్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మొదటి సమావేశాన్ని సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు పలు పనులకు తీర్మానం చేపట్టడం జరిగిందని, అందులో ముఖ్యంగా పలు కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్లను వేయటం కొరకు తీర్మానం చేపట్టినట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని విద్యుత్ దీపాలు మరియు ఇతర కార్యక్రమాలకు కూడా తీర్మానం చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ వికార్ పాషా, వార్డ్ సభ్యులు నితిన్, అశోక్, విజయలక్ష్మి, రాజు, గంగాధర్, సయ్యద్, షేక్ సబిత్, పౌజియా బేగం, గౌసియా బేగం, సాయమ్మ, లక్ష్మబాయి, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, కరోబార్ మంగు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## - ఇంచార్జ్ ఏపీఎం రాంనారాయణ గౌడ్

**సూర్య నాగిరెడ్డి పేట్**



మండలంలోని మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు అనువైన ఆదాయ మార్గాలను ఎంపిక చేసి మహిళాశక్తిలో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలను బ్యాంకు లింకేజీ మరియు స్త్రీనిధి రుణాలు ఇప్పించడం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధితో పాటు పేదల ఆర్థిక సుస్థిరతకు కృషి చేయాలని ఇంచార్జ్ ఎపిఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రామ సంఘ సహాయకుల వర్క్ షాప్ సెమినార్లో మాట్లాడారు. మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి వివిధ రకాల పనుల ద్వారా ఆదాయం అభివృద్ధికి వివోఏలు సహకరించాలని తెలిపారు. సిబ్బంది ఉమ్మడి భాగస్వామ్యంతో లక్ష్యసాధన చేయాలని అదేవిధంగా సంస్థాగత నిర్మాణం బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి తదితర అంశాల గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది. సిబ్బంది తమ తమ స్వానుభవం జోడించి నూతన ఉత్తేజంతో ప్రాజెక్టును విజయం దిశగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు దత్తు, నారాయణ, రమేష్, రషీద్, సావిత్రి, నజీర్ స్త్రీ నిధిమేనేజర్ అమల, అకౌంటెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో గాలిపటాల ఎగరవేత, ముగ్గుల పోటీలు

**సూర్య బాల్కొండ/మెండోరా**



మెండోరా మండలంలోని బుస్సాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులలో సృజనాత్మకతను, సంప్రదాయ సంస్కృతిపై ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో గాలిపటాల ఎగరవేత కార్యక్రమం మరియు ఆడపిల్లల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల గాలిపటాలను ఎగరవేశారు. అలాగే ఆడపిల్లలు ఆకర్షణీయమైన ముగ్గులు వేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శమంత ఉపాధ్యాయులు రమేష్, కవిత, అరుంధతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆనందం, ఐక్యత మరియు సంప్రదాయ విలువలపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# పండగకీ ఊరేళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త

## - SI సుహాసిని

**సూర్య బాల్కొండ / మెండోరా**



మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు మెండోరా పోలీసు శాఖ పలు అంశాలపై సూచనలను అందించారు. గ్రామాల్లోని ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు, ఇతర ప్రదేశాలకు, శోభాయాత్రలకు, టూరిజం లాంటి ప్రాంతాలకు పోయేటప్పుడు అట్టి వ్యక్తులు స్థానిక పోలీసులకు ముందస్తుగా సమాచారం అందించాలని ఎస్ఐ జాదవ్ సుహాసిని ఈ సందర్భంగా సూచించారు. రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లోకి వెల్లువారు కొన్ని నిబంధనలు పాటించాలని గుర్తుచేశారు. మీ ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు ఉంటే బ్యాంకు లాకర్ లో భద్రపర్చుకోవాలని లేదా మీ వెంట తీసుకెళ్ళాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఇంటికి డోర్ లాక్ సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ వాడితే రక్షణగా ఉంటుందని అన్నారు. కాలనీ వాసులు 'గస్తి బృందాల'ను ఏర్పాట్లు చేసుకోవాలని, ఇంటి నుంచి వెళ్ళేటప్పుడు పక్కింటి వాళ్లకి, ఇరుగుపొరుగు వారికి సమాచారాన్ని అందిస్తే భద్రతగా ఉంటుందని సూచించారు. అపరిచితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. స్థానిక పోలీసు స్టేషన్ లేదా డయల్ 100 కు సమాచారాన్ని అందించిన అందుబాటులో ఉంటామని SI సుహాసిని తెలిపారు.

# సర్పంచులు-వార్డుమెంబర్ల సన్మానం

## - ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి
## - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నగరంలోని కంటేశ్వర్ బైపాస్‌లో గల నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సన్మానించారు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి గ్రామ సర్పంచ్ పోగుల అనిత సాయి కృష్ణ, వార్డు సభ్యులు ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. డిచ్‌పల్లి మండలం యానంపల్లి గ్రామ సర్పంచ్ తోట భాస్కర్, వార్డు సభ్యులు కూడా ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. అనంతరం సన్మానం చేశారు. ఇందల్వాయి మండలం లోలం గ్రామ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుమెంబర్లను ఎమ్మెల్యే గారు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచులు, వార్డుమెంబర్లు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పేదవారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు చేరేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి శ్రీధర్ గుప్తా నేడే ప్రమాణ స్వీకారం...!

## - హాజరవనున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్
## - రాష్ట్ర జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి శ్రీధర్ గుప్తా. ఎల్లారెడ్డి మండలంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఏకగ్రీవంగా సిద్ధి శ్రీధర్ గుప్తా ను మండల అధ్యక్షుడుగా ఎన్నుకొని నేడు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు సిద్ధి శ్రీధర్ గుప్తా తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర జిల్లా స్థాయి అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఎల్లారెడ్డి మండలంలోని డివిజన్లోని పాల్గొన్నారు నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీధర్ గుప్తా తెలిపారు. ప్రమాణస్వీకారం మధ్యాహ్నం రెండు గంటలకు ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో రెండు గంటల 30 నిమిషాలకు పెద్దల సమక్షంలో ఆర్యవైశ్య సంఘం ఎల్లారెడ్డి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు అధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ గుప్తా తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని ఆయన పేరు కొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు జిల్లా కలెక్టర్‌ను బొకే అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాలయంలో అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సరిగా ఉన్నాయా, భోజనం నాణ్యత ఎలా ఉందని, టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయా, వాటిలో రన్నింగ్ వాటర్ వస్తున్నదా, త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటి కేజీబీవీ ఆవరణలో నిర్మిస్తున్న పెండింగ్‌లో ఉన్న సంపు నిర్మాణ పనులను పరిశీలించి ఆరా తీశారు. సంపు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం స్టోరేజ్ ని పరిశీలించి సరకుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న నిల్వలను స్టోరేజీలో ఉన్న నిల్వల వివరాలను ఆరా తీసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ సందర్శనలో ప్రిన్సిపల్ మంగమ్మ , ఎంఈఓ విజయ్ కుమార్, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ భానుశ్రీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.